క్లుప్తంగా

మంత్రి కోమటిరెడ్డిని కలిసిన కాంగ్రెస్ నాయకులు



కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న నాయకులు

తుర్కపల్లి: మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిని ఆదివారం ఆయన నివాసంలో కాంగ్రెస్ పార్టీ తుర్కపల్లి మండల నాయకులు కలిశారు. మండలంలో రోడ్ల అభివృద్ధిపై ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. వారిలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ శంకర్‌నాయక్, డీసీసీ ఉపాధ్యక్షుడు భాస్కర్‌నాయక్, వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్‌రెడ్డి, ఎంపీటీసీ సభ్యులు మోహన్ బాబునాయక్, మండల ఉపాధ్యక్షుడు రాజారాంనాయక్ తదితరులున్నారు.

కాంగ్రెస్ పార్టీలో చేరిక



కాంగ్రెస్‌లోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే సామేల్

అడ్డగూడూరు: మండల పరిధిలోని ధర్మారం గ్రామానికి చెందిన సర్పంచ్ శీలం జ్యోతి రాములుతోపాటు 10 మంది బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆదివారం తిరుమలగిరి మండలంలోని క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే మందుల సామేల్ వారికి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో లాదినేని నాగయ్య, మందుల నర్సింహ, లక్ష్మణ్ చారి పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు సన్మానం

ఆలేరురూరల్: ఆలేరు పట్టణ కేంద్రంలోని శివాలయం ఆవరణలో ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యను ఆ సంఘం నాయకులు సన్మానించారు. అనంతరం బంద్రు నర్సింహులు వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో సంఘం నాయకులు పసుపునూరి వీరేశం, సముద్రాల సత్యం, అయిత వెంకటేష్, ప్రకాష్, కృష్ణ, లక్ష్మణ్, రాజు, రవి, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

చైతన్య యువజన సమైఖ్య కమిటీ ఎన్నిక

భూదాన్‌పోచంపల్లి: మున్సిపాలిటీ పరిధిలోని రేవనపల్లిలో ఆదివారం చైతన్య యువజన సమైఖ్య నూతన కమిటీని నాయకులు మర్రి నర్సింహారెడ్డి, గుండు మధు, రావుల జంగయ్య ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా గుండు రాజు, ఉపాధ్యక్షుడిగా దుద్యాల రవీందర్, ప్రధాన కార్యదర్శిగా వనం వెంకటేశం, సహాయ కార్యదర్శిగా చిలువేరు రాములు, కోశాధికారిగా గుర్రం నర్సింహ, సాంస్కృతిక కార్యదర్శిగా రవ్వ లక్ష్మయ్య, క్రీడల కార్యదర్శిగా గుర్రం నాగేశ్వర్, కార్యవర్గ సభ్యులుగా గోదాసు సీతయ్య, వనం భాస్కర్, కప్పల జంగయ్య, చిలువేరు లక్ష్మణ్, వనం లక్ష్మణ్, జంగయ్య, కొంగరి ఉపేందర్, మైసగోని మహేశ్ ఎన్నికయ్యారు.

లెనిన్ వర్ధంతి



నివాళులర్పిస్తున్న గోద శ్రీరాములు

భువనగిరిటౌన్: జిల్లా కేంద్రంలోని సీపీఐ కార్యాలయంలో లెనిన్ వర్ధంతి నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన చిత్రపటానికి సీపీఐ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు నివాళులర్పించి మాట్లాడారు. లెనిన్ చెప్పిన మాటలు, చేసిన పోరాటం, చూపిన మార్గం, ఆయన రచనలు కోట్లాది మంది మెదళ్లను ఆలోచింపజేశాయన్నారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ఏశాల అశోక్, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు వస్తువుల అభిలాష్, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు దాసరి లక్ష్మయ్య, చిక్క నరసయ్య పాల్గొన్నారు.

బెల్టు దుకాణాలు నిర్వహిస్తే చర్యలు

చౌటుప్పల్: గ్రామాల్లో బెల్టు దుకాణాలను తక్షణమే మూసివేయాలని సీఐ దేవేందర్ అన్నారు. మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లోని బెల్టు దుకాణాదారులతో ఆదివారం పోలీస్‌స్టేషన్‌లో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. గతంలో బెల్టు దుకాణాలు నడుపుతూ పట్టుబడి బైండోవర్ అయిన వారు తిరిగి మద్యం అమ్మితే క్రిమినల్ కేసులు పెడతామని హెచ్చరించారు. గ్రామాల్లో ఎక్కడైనా బెల్టు దుకాణాలు కనిపిస్తే 100 నంబర్‌కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని ప్రజలను కోరారు. ఆయన వెంట ఎస్ఐలు ధనుంజయ్య, యాదగిరి, సిబ్బంది పాల్గొన్నారు.



చౌటుప్పల్ పోలీస్‌స్టేషన్‌లో బెల్టు దుకాణదారులతో మాట్లాడుతున్న సీఐ

రామాలయాలు ముస్తాబు



కాషాయ తోరణాలతో అలంకరించిన మాసుకుంటలోని శ్రీ సీతారామాంజనేయ ఆలయం

భువనగిరి: అయోధ్య రాముడి విగ్రహ ప్రాణప్రతిష్ఠను పురస్కరించుకుని భువనగిరి పట్టణ వ్యాప్తంగా పలు ఆలయాల వద్ద ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. స్వచ్ఛ తీర్థ అభియాన్ పేరుతో పలు దేవాలయాలను శుభ్రం చేశారు. పట్టణంలో ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలలకు స్వచ్ఛందంగా సెలవు ప్రకటించారు. బాలరాముడి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమాన్ని ప్రత్యక్షంగా వీక్షించేందుకు ప్రత్యేకంగా స్క్రీన్‌లు ఏర్పాటు చేస్తున్నారు. ఉత్సవం సందర్భంగా పల్లకీ ఊరేగింపు నిర్వహించనున్నారు. అదేవిధంగా అన్నదానాలు నిర్వహించనున్నారు. సాయంత్రం ఆలయాల వద్ద దీపోత్సవాలు, ఇంటి ముంగిట దీపాలు వెలిగించాలని సందేశాలు పంపించారు. పట్టణంలోని శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరాలయం, దక్షణేశ్వర స్వామి దేవాలయం, శ్రీ భవాని రామలింగేశ్వాలయం, ఆజాద్ రోడ్డులోని భక్త భజన మండలి అలయాల్లో రాముడి సంకీర్తనలు, హనుమాన్ చాలీసా, రాముని దండకం, పఠించడంతో పాటు భజన కార్యక్రమాలు ఏర్పాటు చేశారు.

శ్రీరామోత్సవం – మన గ్రామోత్సవానికి ఏర్పాట్లు

భూదాన్‌పోచంపల్లి: అయోధ్యలో బాలరాముడి ప్రాణ ప్రతిష్ఠను పురస్కరించుకొని నిర్వహిస్తున్న అయోధ్య శ్రీరామోత్సవం – మన గ్రామోత్సవంలో భాగంగా భూదాన్‌పోచంపల్లి పట్టణ కేంద్రంలోని శ్రీ మార్కండేశ్వరస్వామి దేవాలయాన్ని ముస్తాబు చేశారు. ఈ సందర్భంగా దేవాలయ కమిటీ నిర్వాహకులు మాట్లాడుతూ సోమవారం సీతారామచంద్రుడి సుప్రభాతం, విశేష అభిషేకాలు, సామూహిక శ్రీవిష్ణు సహస్రనామ స్తోత్రపారాయణం, శ్రీ సీతారామచంద్ర పూజ, శ్రీరామ యజ్ఞం ఉంటుందని తెలిపారు.

ముస్తాబవుతున్న దేవాలయాలు

చౌటుప్పల్: అయోధ్యలో శ్రీరాముడి విగ్రహ ప్రతిష్ఠాపనను పురస్కరించుకుని గ్రామాల్లో దేవాలయాలు ముస్తాబవుతున్నాయి. ప్రధానంగా శ్రీసీతారామచంద్రస్వామి దేవాలయాలను విద్యుత్ దీపాలతో అలంకరించారు. మున్సిపాలిటీ పరిధిలోని లింగోజిగూడెం గ్రామంలో ఆదివారం టెలికాం అడ్వయిజరీ బోర్డు సభ్యుడు రమనగోని శంకర్ రామాలయాన్ని శుభ్రంచేశారు. ఆయా కార్యక్రమాల్లో దాసోజు భిక్షమాచారి, ఊదరి రంగయ్య, ఎర్ర గణేష్, కడారి అయిలయ్య, పోలేపల్లి భాస్కర్, పిల్ల శంకరయ్య, బాతరాజు గణేష్, లింగస్వామి, పర్నె శేఖర్‌రెడ్డి, ఎర్ర కిష్టయ్య, పర్నె శ్రీకాంత్‌రెడ్డి, ఎర్రబెల్లి శివకుమార్, తదితరులు పాల్గొన్నారు.

హనుమాన్ ఆలయంలో

రామన్నపేట: స్వచ్ఛ తీర్థ అభియాన్ కార్యక్రమంలో భాగంగా రామన్నపేట పట్టణంలోని హనుమాన్ ఆలయాన్ని, బస్‌స్టేషన్ పరిసరాలను ఆదివారం బీజేపీ నాయకులు శుద్ధి చేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ, పీఏసీఎస్ డైరెక్టర్ కన్నెకంటి వెంకటేశ్వరాచారి, సిందం లింగయ్య, మామిళ్లపల్లి ధీరజ్, సుర్వీ హరిబాబు, కామిశెట్టి కిషన్, కామిశెట్టి రాంబాబు, సాయి, భూపాల్‌గౌడ్ పాల్గొన్నారు.

ఉత్సవాలను వీక్షించేందుకు ఏర్పాట్లు పూర్తి

అడ్డగూడూరు: శ్రీరామ జన్మభూమి, అయోధ్య రామ్‌లల్లా విగ్రహాల ప్రాణప్రతిష్ఠ మహోత్సవాలను వీక్షించేందుకు అడ్డగూడురు మండల కేంద్రంలోని శ్రీకోండడ రామస్వామి ఆలయంతోపాటు మండలంలోని వివిధ గ్రామాల్లో ఆదివారం ఆలయాల్లో ఏర్పాటు పూర్తి చేశారు. టీవీ, ఎల్ఈడీ స్క్రీన్ ఏర్పాటు చేశారు. ఆలయాలను విద్యుత్ దీపాలతో అలంకరించారు.

విగ్రహ ప్రతిష్ఠాపన విజయవంతం కావాలి

వలిగొండ: అయోధ్యలో సోమవారం నిర్వహించనున్న శ్రీరామ విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమం విజయవంతం కావాలని హైదరాబాద్‌లోని యజ్ఞ ఫౌండేషన్ అధ్యక్షుడు పాలెం వెంకటేష్ కోరారు. ఆదివారం వలిగొండ మండల కేంద్రంలోని శ్రీ త్రిశక్తి ఆలయంలో ఫౌండేషన్ సభ్యులతో కలిసి 101 కొబ్బరికాయలు కొట్టారు. కార్యక్రమంలో యాట మహేందర్, బడుగు హరినాథ్, నల్ల భూమిక, రాణా ప్రాతాపరెడ్డి పాల్గొన్నారు.

ముస్తాబవుతున్న రామాలయాలు

తుర్కపల్లి: మండల కేంద్రంలోని శ్రీసీతారామాంజనేయ స్వామి దేవాలయాన్ని ఆదివారం భక్తులు శుభ్రం చేసి అలంకరించారు. మాదాపూర్, తిర్మాలపూర్, దత్తాయపల్లి గ్రామాల్లో హోమాలు, భజనలు, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ట్రస్టు సభ్యులు తెలిపారు.

వెల్లంకిలో శ్రీరామనామ సంకీర్తన

రామన్నపేట: అయోధ్యలో శ్రీరాముడి విగ్రహ ప్రాణప్రతిష్ఠను పురష్కరించుకొని ఆదివారం వెల్లంకి శ్రీ ఆంజనేయస్వామి దేవాలయంలో శ్రీరామనామ సంకీర్తన కార్యక్రమం నిర్వహించారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రసాదం పంపిణీ చేశారు. ప్రతిష్ఠా మహోత్సవాన్ని పురష్కరించుకుని సోమవారం ప్రత్యేక అభిషేకాలు, హోమం, అర్చనలు నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మదూరి ప్రభాకర్ రావు, వెంకటేశ్వర్‌రావు, తాటిపాముల స్వామి, తాటిపాముల శేఖర్‌గౌడ్, అయిటిపాముల పెద్దులు, బత్తుల శ్రీనివాస్, గంట వెంకట్‌రెడ్డి, దొమ్మాటి లింగారెడ్డి, ఎడ్ల సత్తిరెడ్డి, మొగిలి లింగయ్య, నాగరాజు, సతీష్, వనం హరీష్, నవీన్, స్వామి, రాజు పాల్గొన్నారు.



రామనామ సంకీర్తన చేస్తున్న భక్తులు



విద్యుత్ దీపాల అలంకరణలో శ్రీకోదండ రామస్వామి ఆలయం



వలిగొండ త్రిశక్తి ఆలయంలో కొబ్బరికాయలు కొడుతున్న యజ్ఞ ఫౌండేషన్ సభ్యులు



మాదాపూర్‌లో సీతారామ ఆలయాన్ని శుభ్రం చేస్తున్న భక్తులు



చౌటుప్పల్: లింగోజిగూడెంలో ఆలయాన్ని శుభ్రం చేస్తున్న బీజేపీ నాయకులు



చౌటుప్పల్‌లో శ్రీరాముడి వేషధారణలో విద్యార్థి

క్రీడాకారులను ప్రోత్సహించాలి

ఆత్మకూరు(ఎం): గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించాలని ఎస్ఐ దొమ్మేటి నాగరాజు అన్నారు. ఆదివారం ఆత్మకూరు మండలంలోని పుల్లాయిగూడెంలో బీజేపీ యువమోర్చా మండల అధ్యక్షుడు పొనగాని రవీందర్ గౌడ్ జ్ఞాపకార్థం బీజేపీ మండల అధ్యక్షుడు తడిసిన మల్లారెడ్డి ఆర్థిక సాయంతో పుల్లాయిగూడెం క్రికెట్ ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ నిర్వహించిన జిల్లా స్థాయి క్రికెట్ పోటీలు ముగిసాయి. మొదటి బహుమతి పుల్లాయిగూడెం క్రికెట్ ఫ్రెండ్స్ యూత్‌కు, రెండవ బహుమతి రాఘవాపురం లెవన్ స్టార్ యూత్‌కు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ పెసరు గిరిజ, ఉప సర్పంచ్ ఆవుల రమేష్, రిటైర్డ్ ఆర్మీ జీడిమల్ల సుభాష్‌రెడ్డి, బీజేపీ రాష్ట్ర నాయకులు బొట్టు అబ్బయ్య, జిల్లా నాయకులు బొబ్బల ఇంద్రారెడ్డి, నాయకులు మజ్జిగ నరేష్, బండి ఉప్పలయ్య, గాడిపెల్లి ఉదయ్‌కుమార్, కందుల సంతోష్‌కుమార్, నిర్వాహకులు నర్రాముల రామలింగయ్య, మహేష్, సూర్య, కల్యాణ్, వినయ్ పాల్గొన్నారు.



గెలుపొందిన జట్టుకు బహుమతులు అందజేస్తున్న ఎస్ఐ దొమ్మేటి నాగరాజు

రాజిరెడ్డి సేవలు చిరస్మరణీయం

భువనగిరి రూరల్: హన్మాపురం సర్పంచ్ ఎడ్ల రాజిరెడ్డి సేవలు చిరస్మరణీయమని జెడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డి అన్నారు. భువనగిరి మండలంలోని హన్మాపురం గ్రామంలో నిర్వహించిన రాజిరెడ్డి సంస్మరణ సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. అదేవిధంగా రాజిరెడ్డి కుటుంబసభ్యులను ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి పరామర్శించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సుబ్బూరు బీరు మల్లయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ ఎడ్ల రాజేందర్ రెడ్డి, బీబీనగర్ పీఏసీఎస్ చైర్మన్ మెట్టు సంజీవరెడ్డి, వైస్ ఎంపీపీ ఏనుగు సంజీవరెడ్డి, తంగళ్లపల్లి రవికుమార్, ఎడ్ల సత్తిరెడ్డి, అతికం లక్ష్మీనారాయణ గౌడ్, ఎలిమినేటి కృష్ణారెడ్డి, సింగిరెడ్డి నర్సిరెడ్డి, జనగాం పాండు, అనుమగంటి వెంకటేశం, బోయిని పాండు, ర్యాకల శ్రీనివాస్, సామల వెంకటేశం, అతికం లక్ష్మీనారాయణ గౌడ్, జనగాం పాండు, రచ్చ శ్రీనివాస్‌రెడ్డి, చిందం మల్లికార్జున్, కేశవపట్నం రమేష్, రంగ మల్లేశ్, ఎర్రబోయిన రమేష్ యాదవ్ పాల్గొన్నారు.



రాజిరెడ్డికి నివాళులర్పిస్తున్న జెడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డి తదితరులు

అంజయ్య గౌడ్‌కు నివాళి

భువనగిరి రూరల్: మండలంలోని ముస్త్యాలపల్లి గ్రామంలో గంధమల్ల అంజయ్య గౌడ్ ఇటీవల మృతిచెందగా.. ఆదివారం ఆయన దశదిన కర్మ నిర్వహించారు. మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్ ఆయన చిత్రపటానికి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట బీజేపీ నాయకులు నల్లమాస రాజుగౌడ్, సూదగాని నరేష్ గౌడ్, బూర అభిమాన సంఘం అధ్యక్షుడు ఎండీ జావెద్ ఉన్నారు.

శివశాంత్‌రెడ్డికి పరామర్శ

వలిగొండ: మండలంలోని గొల్నేపల్లికి చెందిన సర్పంచ్ గూడూరి శివశాంత్‌రెడ్డి మాతృమూర్తి సదాలక్ష్మమ్మ ఇటీవలే అనారోగ్యంతో మృతిచెందింది. ఆదివారం భువనగిరి మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్ వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట వంగాల వెంకన్న, తుమ్మల యుగంధర్‌రెడ్డి, బండారపు లింగస్వామి, శ్రీధర్ రెడ్డి, ఖద్రీస్ తదితరులున్నారు.



అంజయ్య గౌడ్‌కు నివాళులర్పిస్తున్న బూర నర్సయ్య గౌడ్

తెలంగాణ ఉద్యమకారుల సంఘం కమిటీ ఎన్నిక

భూదాన్‌పోచంపల్లి: పోచంపల్లి తెలంగాణ ఉద్యమకారుల సంఘం నూతన కమిటీని ఆదివారం భూదాన్‌పోచంపల్లి పట్టణ కేంద్రంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా బైరు రామాంజనేయులుగౌడ్, గౌరవ సలహాదారులుగా గోరంటి సుదర్శన్‌రెడ్డి, పాక మల్లేశ్‌యాదవ్, బొంగు బాలమణి, క్లోం రాఘవరెడ్డి, గౌరవ అధ్యక్షులుగా మెరుగు శశికళ, కొట్టం కరుణాకర్‌రెడ్డి, మైసగోని వెంకటేశం, ఉపాధ్యక్షుడిగా కూసుకుంట్ల కొండల్‌రెడ్డి, ప్రధానకార్యదర్శిగా కూరపాటి బాబు, సహాయ కార్యదర్శిగా కొంక లక్ష్మీనారాయణ, కోశాధికారిగా జమ్మడి ముత్యంరెడ్డి, సభ్యులుగా జోగు శ్రీనివాస్, ఎలగందుల ఉప్పలయ్య, చింతల శ్రీశైలం, కుదుముల జనార్థన్‌రెడ్డి, ఏనుగు సుదర్శన్‌రెడ్డి, బూడిద మారయ్య, గోడశ్ల సుధాకర్, ఉడుతల శ్రీశైలం, నోముల బస్వారెడ్డి, కొండమడుగు భీమయ్య, కొండమడుగు మల్లయ్య, కానుగు పోషయ్య ఎన్నికయ్యారు.



ఎన్నికైన నూతన కమిటీ

తెలంగాణ ఉద్యమకారులకు గుర్తింపునివ్వాలి

రామన్నపేట: తెలంగాణ ఉద్యమకారులకు తగిన గుర్తింపు ఇవ్వాలని, 250 గజాల స్థలం, రూ.25 వేల పింఛన్ అందించాలని రామన్నపేట మండల ఉద్యమకారుల సంఘం ప్రతినిధులు కోరారు. ఆదివారం వలిగొండలో తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారుల ఫోరం అధ్యక్షుడు డాక్టర్ చీమ శ్రీనివాస్‌ను కలిశారు. కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారుల మైనారిటీ సెల్ అధ్యక్షుడు ఎస్‌కే చాంద్, రామన్నపేట మండల ఉద్యమకారుల సంఘం అధ్యక్షుడు నోముల శంకర్, బొడ్డుపల్లి లింగయ్య, నక్క శంకరయ్య, వేణు పాల్గొన్నారు.



చీమ శ్రీనివాస్‌ను కలిసిన రామన్నపేటకు చెందిన ఉద్యమకారులు

ప్రభుత్వ కళాశాల అభివృద్ధికి చేయూతనివ్వాలి



మాట్లాడుతున్న జిట్టా బాలకృష్ణారెడ్డి

భువనగిరి: పట్టణంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ చేయూతనివ్వాలని పూర్వ విద్యార్థి, తెలంగాణ ఉద్యమ కారుడు జిట్టా బాలకృష్ణారెడ్డి కోరారు. ఆదివారం కళాశాల ఆవరణలో నిర్వహించిన పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో ఆయన మాట్లాడారు. కళాశాలలో చదువుకున్న ఎంతో మంది విద్యార్థులు వ్యాపార, వాణిజ్య, ఉద్యోగ, సంక్షేమ, రాజకీయ రంగాల్లో ఉన్నత స్థాయిలో ఉన్నారన్నారు. కళాశాలలో మౌలిక వసతుల కల్పనతో పాటు అధునాతన విద్యావిధానం తీసుకురావాల్సిన అవసరముందన్నారు. కళాశాల అభ్యున్నతికి ఫిబ్రవరి 4న సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు, మేధావులు గోమారి సుధాకర్ రెడ్డి, జైని రవీందర్, వివేక్, లక్ష్మీనారాయణ, హమీద్, సోమయ్య, కిష్టయ్య, లింగారెడ్డి, విజయకుమార్, జహంగీర్, వెంకటేశ్వర్లు, బాలరాజు, రాజు, నాగరాజు, రవి, మనోరంజన్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



బీబీనగర్: ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు



సమ్మేళనానికి హాజరైన పూర్వ విద్యార్థులు

బీబీనగర్: మండలంలోని కొండమడుగు గ్రామంలో జెడ్పీ పాఠశాల 2005–2006బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు ఆదివారం పాఠశాల ఆవరణలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా పూర్వ ఉపాధ్యాయులను సత్కరించారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు కిషోర్, మున్నా, కృష్ణ, కుమార్, బాలకృష్ణ, అనిత, భార్గవి, నస్రీన్, అనూష, స్వప్న, మానస, గీత, ప్రగతి, లావణ్య, పారిజాత, కల్పన, సుమలత, గణేష్, విజయ్ పాల్గొన్నారు.

సంస్థాన్ నారాయణపురం: మండల కేంద్రంలోని జెడ్పీ పాఠశాల 1990–91 పదో తరగతి బ్యాచ్ విద్యార్థులు ఆంథోళ్ మైసమ్మ దేవాలయ సమీపంలో ఆదివారం పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. చిన్ననాటి జ్ఞాపకాలు గుర్తుచేసుకున్నారు. అనంతరం పూర్వ విద్యార్థుల సంక్షేమ సంఘం ఏర్పాటు చేశారు.

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలోని మాతృశ్రీ డిగ్రీ కళాశాలకు చెందిన 2008–11 బ్యాచ్‌కు చెందిన విద్యార్థులు ఆదివారం స్థానికంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. పాఠాలు బోధించిన అధ్యాపకులను సత్కరించారు. అనంతరం స్థానిన అనాథాశ్రమానికి 50కిలోల బియ్యం, పండ్లు అందజేశారు. ప్రిన్సిపాల్ మహేందర్‌రెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఓటుహక్కు నమోదు చేసుకోవాలి

భూదాన్‌పోచంపల్లి: అర్హులు ఓటరు జాబితాలో తమ పేరును నమోదు చేసుకోవాలని తహసీల్దార్ వీరాబాయి అన్నారు. ఆదివారం భూదాన్‌పోచంపల్లి మండల వ్యాప్తంగా అన్ని పోలింగ్ బూత్‌లలో ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జనవరి 01, 2024 నాటికి 18 సంవత్సరాలు నిండిన యువతీ, యువకులు ఓటరు జాబితాలో ఓటు హక్కు కోసం నమోదు చేసుకోవచ్చని తెలిపారు. ఆదివారం నిర్వహించిన ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమంలో 18 దరఖాస్తులు వచ్చాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ నాగేశ్వర్‌రావు, ఎంఆర్ఐ వెంకట్‌రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ సైదిరెడ్డి, బీఎల్‌ఓలు తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన

అడ్డగూడూరు: ప్రత్యేక ఓటరు జాబితా సవరణలో భాగంగా ఆదివారం మండల కేంద్రంతో పాటు, చౌల్లరామారం, చిన్నపడిశాల, జానకిపురం, కోటమర్తి గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను తహసీల్దార్ శేషగిరిరావు పరిశీలించారు. ఓటరు జాబితా వివరాలు అడిగి తెలుసుకున్నారు. అర్హులైన ప్రతి ఒక్కరినీ ఓటరుగా నమోదు చేయాలని బీఎల్‌ఓలకు సూచించారు.



దరఖాస్తులు స్వీకరిస్తున్న తహసీల్దార్

చావా ఫౌండేషన్ సేవలు అభినందనీయం

వలిగొండ: చావా ఫౌండేషన్ పేద ప్రజలకు చేస్తున్న సేవలు అభినందనీయమని ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. ఆదివారం వలిగొండ మండలంలోని మాందాపురంలో చావా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత వైద్య శిబిరంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గ్రామస్తులకు పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు.



అనిల్ కుమార్‌రెడ్డికి పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

సంక్షిప్త సమాచారం

→ **సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి**

ఆలేరురూరల్: హమాలీ కార్మికులకు ప్రభుత్వం వెంటనే సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని సీఐటీయూ జిల్లా నాయకుడు మొరిగాడి రమేష్, ఆవాజ్ జిల్లా అధ్యక్షుడు ఎక్బాల్ అన్నారు. ఆదివారం ఆలేరు పట్టణ కేంద్రంలోని స్థానిక సివిల్ గోదాంలో పనిచేస్తున్న హమాలీలను వారు కలిసి మాట్లాడారు. పేద కార్మికులకు సంక్షేమ బోర్డు ద్వారా పెన్షన్లు, ఇళ్ల స్థలాలు ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో అంగిరేకుల సత్యనారాయణ, జగన్, సుధాకర్, బాలరాజు, ఐలయ్య, భిక్షపతి, సిద్దులు, నాగయ్య, శివ, బీరయ్య, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

→ **సీసీరోడ్డు నిర్మించాలి**

వలిగొండ: మండలంలోని లోతుకుంటలో గల ఆదర్శ పాఠశాల, కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల వరకు సీసీరోడ్డు నిర్మించాలని ఏబీవైఎఫ్ నాయకులు కోరారు. ఈమేరకు ఆదివారం ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. పాఠశాల ప్రహరీ, డ్రెయినేజీ సమస్య పరిష్కరించాలని కోరారు. వారిలో ఎల్లంకి మహేష్, సుద్దాల సాయికుమార్, మేడి దేవేందర్, మచ్చ లక్ష్మీనారాయణ, బొడిగె సుదర్శన్ తదితరులున్నారు.

→ **పట్టభద్రులు ఓటుకు దరఖాస్తు చేసుకోవాలి**

మోత్కూరు: అర్హులైన పట్టభద్రులు ఓటుకు దరఖాస్తు చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు, అడ్వకేట్ యుగంధర్ తెలిపారు. ఆదివారం మోత్కూరులో విలేకరులతో ఆయన మాట్లాడారు. దరఖాస్తుకు చివరి తేది ఫిబ్రవరి 6 వరకే ఉందని పేర్కొన్నారు.

→ **మాంసం, మద్యం దుకాణాలు మూసివేయాలి**

చౌటుప్పల్ : అయోధ్యలో శ్రీరాముడి విగ్రహ ప్రాణప్రతిష్ఠ నేపథ్యంలో చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని చికెన్, మటన్, మద్యం దుకాణాలు మూసివేయాలని మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. మున్సిపాలిటీకి చెందిన ప్రజలతోపాటు ప్రముఖరంగాలకు చెందిన వ్యక్తుల నుండి వచ్చిన ప్రత్యేక సూచనల మేరకు ఈ నిర్ణయం తీసుకున్నామని పేర్కొన్నారు.

→ **కాంగ్రెస్ మండల యూత్ అధ్యక్షుడిగా సురేష్**

ఆలేరురూరల్: ఆలేరు మండలం మందనపల్లి గ్రామానికి చెందిన ఉట్కూరి సురేష్ కాంగ్రెస్ యూత్ అధ్యక్షుడిగా నియామకమయ్యారు. ఈమేరకు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఆదివారం యాదగిరిగుట్టలోని పార్టీ కార్యాలయంలో సురేష్‌కు నియామక పత్రం అందజేశారు. కార్యక్రమంలో యూత్ నియోజకవర్గ ఉపాధ్యక్షుడు పల్లె సంతోష్, కార్యదర్శి కర్రె అజయ్, శివశంకర్, పర్రె రమేష్, మధు, బాలరాజు, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

→ **నేతాజీ యువజన మండలి జట్టుకు ప్రథమ బహుమతి**

ఆత్మకూరు(ఎం): ఆత్మకూరు(ఎం) మండలంలోని సింగారం పరిధి కాల్వపల్లిలో నిర్వహించిన క్రికెట్ పోటీల్లో మండల కేంద్రానికి చెందిన నేతాజీ యువజన మండలి జట్టు ప్రథమ బహుమతి గెలుపొందింది. వీరిని సర్పంచ్ జన్నాయికోడె నగేష్, పీఏసీఎస్ చైర్మన్ జిల్లాల శేఖరరెడ్డి, ఎంపీపీ యాస కవిత, ఉప సర్పంచ్ నవ్యులు షీల్డు అందజేసి, అభినందించారు. కార్యక్రమంలో నేతాజి యువజన మండలి అధ్యక్షుడు పి. శ్యాంతన్‌రాజు, ప్రధాన కార్యదర్శి ఎలిమినేటి మురళీకృష్ణ పాల్గొన్నారు.

→ **ఎంఆర్‌పీఎస్ మండల కార్యవర్గం ఎన్నిక**

బొమ్మలరామారం: మండల కేంద్రంలో ఆదివారం నిర్వహించిన మండల స్థాయి సమావేశంలో ఎంఆర్‌పీఎస్ (టీఎస్) మండల కార్యవర్గాన్ని ఎన్నుకున్నట్లు ఆ సంఘం రాష్ట్ర కార్యదర్శి రంగపురం స్వామి తెలిపారు. మండల అధ్యక్షుడిగా చౌదర్‌పల్లి గ్రామానికి చెందిన మైలారం జంగయ్య, ఉపాధ్యక్షులుగా బాణాల నగేష్, ప్రధాన కార్యదర్శిగా రంగపురం శ్రీకాంత్, అధికార ప్రతినిధిగా మైలారం రాజు, మండల యువసేన అధ్యక్షులుగా రమేష్, కార్యవర్గ సభ్యులుగా గజ్వేల్లి భిక్షపతి, బాల్‌రాజ్, మొగులయ్య, రొంపి గణేష్‌లను ఎన్నుకున్నారు.

→ **చర్యలు తీసుకోవాలి**

బొమ్మలరామారం: కులం పేరుతో దూషించిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని ధర్మ సమాజ్ పార్టీ జిల్లా కన్వీనర్ నరేంద్ర మహరాజ్ కోరారు. మునుగోడు నియోజకవర్గం తేరెట్‌పల్లి గ్రామానికి చెందిన అజయ్.. బీఆర్ అంబేద్కర్ పట్ల అనుచిత వాఖ్యలు చేయడంతోపాటు, తమ పార్టీ కార్యకర్త నర్సింగ్‌ను కులం పేరుతో దూషించాడని స్థానిక ఎస్ఐ శ్రీనివాస్‌రెడ్డికి ఆదివారం ఫిర్యాదు చేశారు. ఆయన వెంట ధర్మ సమాజ్ పార్టీ నాయకులు నరేందర్, అశోక్ యాదవ్, చంద్రపాల్, మహేష్, సురేష్, శ్రీకాంత్, వెంకటేష్, నరేందర్, నరేష్, జంగయ్య, శ్రీనివాస్, ప్రవీణ్ ఉన్నారు.

→ **ప్రభుత్వ విప్‌ను కలిసిన నాయకులు**

బొమ్మలరామారం: మండలంలోని మైలారం గ్రామ సర్పంచ్, కాంగ్రెస్ మండల నాయకులు ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్యను ఆదివారం కలిశారు. ఈ సందర్భంగా మైలారంలో నిర్మించిన పల్లె దవాఖాన (హెల్త్ సబ్ సెంటర్) భవనం, ముదిరాజ్ భవనాలను ఈ నెల 25న ప్రారంభించనున్న నేపథ్యంలో ఆహ్వానం అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ వడ్లకొండ అరుణ ఆనంద్, కాంగ్రెస్ మండల నాయకులు బండ వెంకటేష్, మాదిరెడ్డి ముకుంద్ రెడ్డి, ఏనుగు శ్యామల్ రెడ్డి, తత్తరి గిరిప్రసాద్, వడ్లకొండ భిక్షపతి తదితరులున్నారు.

→ **క్రీడాకారులకు అన్నదానం**

బీబీనగర్: మండలంలోని వెంకిర్యాల గ్రామంలో నిర్వహిస్తున్న ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీల్లో పాల్గొంటున్న క్రీడాకారులకు ఆదివారం పింగళ్ సేవాదళ్ ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. అదేవిధంగా మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ ప్లేయర్లకు షీల్డ్‌లు అందజేశారు. కార్యక్రమంలో సేవాదళ్ నాయకులు మోయిన్, రఘునందన్‌గౌడ్ పాల్గొన్నారు.